## Information on Calculation of Income Tax for 2011-2012 in Telugu

www. apschool.tk

# 2011-2012 ఆర్థిక సంవత్సరము - ఆదాయపుపన్ను గణన

**Finance Act- 2011** ప్రకారము ది. 1-4-2011 నుండి 31-3-2012 వరకు వర్తించే విధంగా ఆదాయపుపన్ను చట్టము (1961)లో 2011-2012 ఆర్థిక సం॥నకు ఉద్యోగుల జీతాదాయమునకు సంబంధించి అనేక మార్పులు చేర్పులు చోటుచేసుకున్నవి. వాటిని పరిశీలిద్దాం.

**1. ఆదాయపుపన్ను శ్లాబులు:-**

| కేటగిరీ | 2011-2012 ఆర్థికసంవత్సరము మరియు 2012-13 మదింపు సం॥నకు ఆదాయపు పన్ను శ్లాబు | |
|---|---|---|
| | శ్లాబు | పన్నురేటు |
| 60సం॥లలోపు **పురుషులకు** | రూ. 1,80,000 వరకు<br>రూ. 1,80,000 నుండి 5,00,000 వరకు<br>రూ. 5,00,000నుండి 8,00,000 వరకు<br>రూ. 8,00,000 పైన | పన్ను లేదు<br>**10%**<br>**20%**<br>**30%** |
| 60సం॥లలోపు **మహిళలకు** | రూ. 1,90,000 వరకు<br>రూ. 1,90,000 నుండి 5,00,000 వరకు<br>రూ. 5,00,000నుండి 8,00,000 వరకు<br>రూ. 8,00,000 పైన | పన్ను లేదు<br>**10%**<br>**20%**<br>**30%** |
| 60సం॥లపైన 80సం॥లలోపు **అందరకు** | రూ. 2.5 లక్షల వరకు<br>రూ. 2.5 లక్షల నుండి 5,00,000 వరకు<br>రూ. 5,00,000నుండి 8,00,000 వరకు<br>రూ. 8,00,000 పైన | పన్ను లేదు<br>**10%**<br>**20%**<br>**30%** |
| 80సం॥లపైన **అందరకు** | రూ. 5 లక్షల వరకు<br>రూ. 5,00,000నుండి 8,00,000 వరకు<br>రూ. 8,00,000 పైన | పన్ను లేదు<br>**20%**<br>**30%** |
| **విద్యాసెస్సు :- చెల్లించవలసిన ఆదాయపుపన్నుపై 3% విద్యాసెస్సు** | | |

**2. పొదుపు పథకాలలో నిల్వకు 1 లక్ష వరకు అనుమతి :**

పొదుపు పథకాలైన GPF, ZPPF, PLI, LIC, GIS, CPS, NSC, APGLI, PPF, KVP, SBI Life, ఇంటిరుణంపై చెల్లించు అసలు మరియు ఇద్దరు పిల్లలకు ఏ తరగతి వరకైనా చెల్లించిన ట్యూషన్ ఫీజు మొదలైన వాటికి సెక్షన్ 80C ప్రకారము **గరిష్టంగా రు. 1లక్ష వరకు** పొదుపు చేయుటకు అనుమతించబడినది. గత ఆర్థిక సం॥లో ఇచ్చినట్లుగానే దీర్ఘకాలపు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాండ్లలో అదనముగా రు. 20,000/లు వరకు పొదుపు చేయుటకు 80CCF క్రింద అనుమతించబడినది. 80C, 80CC మరియు 80CCF లలో కలిపి రు. 1,20,000/-ల వరకు పొదుపు పథకాలలో జమకు అనుమతించబడును.

**3. HRA మినహాయింపు ఫార్ములా :-** ఈ క్రింది వానిలో ఏది తక్కువైతే అంత ఆదాయము నుండి మినహాయింపు పొందవచ్చును.

1) ఇంటి అద్దె భత్యముగా పొందిన మొత్తము
2) ఇంటి అద్దెగా చెల్లించిన మొత్తము - 10% (మూల వేతనము + D A)
3) 50% వేతనము (మెట్రోనగరములు), 40% వేతనము (పట్టణాలు, గ్రామాలు)

**Note:**

1) ఇంటి అద్దె అలవెన్సు నెలకు రు. 3000/- కన్నా (సం॥నకు సరాసరి రు. 36,000/లు) ఎక్కువ పొందుతున్నవారు, దానికి మినహాయింపు పొందాలంటే విధిగా **"ఇంటి అద్దె రశీదు"** DDO కు సమర్పించాలి.

2) స్వంత ఇంట్లో నివసించువారికి HRA మినహాయింపు వర్తించదు.

**4. ఆదాయముగా పరిగణించబడని అంశములు:-**

1) పదవీ విరమణ తర్వాత పొందే GPF/GIS/APGLI మరియు నగదుగా మార్చుకొన్న సంపాదిత సెలవు, అర్థజీతపు సెలవు. 2) కన్వేయన్స్ ఎలవెన్స్. 3) తల్లి, తండ్రి, భార్య, పిల్లలు ఆధారపడిన సోదర, సోదరీల వైద్యఖర్చులకు పొందిన మెడికల్ రీయింబర్స్‌మెంట్.
4) L.T.C. పై పొందిన ప్రయాణ భత్యము.
5) PF/APGLI లపై అప్పుగా పొందిన సొమ్ము మొ॥నవి.

**5. వృత్తిపన్ను:-** ఉద్యోగి సం॥లో చెల్లించిన వృత్తిపన్ను ఆదాయము నుండి మినహాయించబడును.

**6. ఆదాయముగా పరిగణించబడే జీతభత్యములు:-**

Pay, D.A, H.R.A., I.R., CCA., బోనస్, సబ్‌సిస్టెన్స్ అలవెన్స్, మెడికల్ అలవెన్స్, అదనపు ఇంక్రిమెంట్లు, సరెండర్ లీవ్ జీతము, సెలవుకాలపు జీతము మొ॥నవి. ఆదాయముగా పరిగణించబడును.

**7. ఆదాయపు పన్నుకు సంబంధించి ఏఏ ఫారములు సమర్పించాలి?**

1) జనవరి, ఫిబ్రవరి మాసములలో calculation sheet తో సహా Form-16 పూర్తిచేసి DDO లకు ఇవ్వాలి. ప్రతి ఉద్యోగి ఆదాయపు పన్నుపరిధిలోనికి రాకపోయినా "PAN" కార్డును విధిగా పొందాలి. దీని కొరకు దగ్గరలో ఉన్న C.A. ను సంప్రదించాలి.

2) నికర ఆదాయము రు. 5 లక్షల కంటే ఎక్కువ ఉన్నవారు, బ్యాంకు, పోస్టాఫీసులలో వడ్డీ ద్వారా రు. 10.000/-ల కంటే ఎక్కువ ఆదాయము కల salaried employees మరియు ఒక employer కంటే ఎక్కువ employers వద్ద జీతము పొందువారు "SAHAJ" ఫారములో Return ను 31 జూలై, 2012 లోపు ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్ వారికి సమర్పించాలి.

3) DDO లు e-filing ద్వారా TDS వివరములను I.T. Practioner సహాయముతో online లో పంపాలి.

**8. డ్రాయింగ్ అధికారుల పరిధిలో లేని మినహాయింపులు :-**

సెక్షన్ 80G మరియు సెక్షన్ 80DDB క్రింద జమచూపే మినహాయింపులు డ్రాయింగ్ అధికారులు అనుమతించకూడదని, అవి Income Tax Department యొక్క Assessing అధికారులు Income Tax return (Sahaj)ను జులైలో సమర్పించేటపుడు మాత్రమే అనుమతించి, అధికముగా చెల్లించిన మొత్తమును Refund ఇస్తారని I.T. Department గత సం॥ము DTA/DDOలకు సర్క్యులర్ రూపంలో ఆదేశాలు ఇచ్చినది. (vide E.No. TDS/clarification/1011 dt. 15.12.11 of Addl. Commissioner I. T. Dept., Hyderabad)

**80 G :-** P.M. రిలీఫ్ ఫండ్, C. M. రిలీఫ్ ఫండ్ వంటి 100% మినహాయింపు గలవాటికి ఇచ్చే చందాలు తప్ప 80G క్రిందకు వచ్చే 50%/ 30% మినహాయింపు పరిధిలోకి వచ్చే ఏ ఇతర చందాలను DDO అనుమతించరాదు.

గమనిక:- 80G మినహాయించకముందు, నికర ఆదాయములో 10% కన్నా ఎక్కువ సొమ్మును 80G క్రింద వర్తించే చందాలుగా అనుమతించరాదు.

**80** DDB **:-** Cancer, Talassemia, Haemophilia, Nuerolological diseases, Aids మరియు Chronical renal Failure వంటి ప్రాణాంతక వ్యాధులలో సంబంధిత ఆర్థిక సం॥లో బాధపడుచున్నవారు మరియు వారిపై ఆధారపడిన తల్లి, తండ్రి, భార్య/భర్త, పిల్లలు, సోదరుడు, సోదరి వారికి వైద్యఖర్చుల నిమిత్తము రు. 40,000/- (60 సం॥పైబడితే రు. 60,000/-) వరకు సెక్షన్ 80DDB కింద మినహాయింపు కలదు. Form 10-I లో ప్రభుత్వ Hospital లో పనిచేసే Specialist Doctors చే ఖర్చుల వివరములతో సహా గల ధృవపత్రము ఉంటేనే ఈ మినహాయింపు వరిస్తుంది. ఈ మినహాయింపు IT Dept. Assesing Officer పరిధిలోనిది. (DDO పరిధిలోకి తెచ్చుటకు ప్రాతినిధ్యం చేయాలి).

**9. ఆదాయము నుండి మినహాయింపులు పొందగలిగే అంశాలు :-**

1) ప్రభుత్వ, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు పెన్షన్ స్కీమ్‌లకు సం॥నకు చెల్లించే ప్రీమియం రు. 1 లక్ష వరకు గరిష్టంగా మినహాయింపు 80CCC ప్రకారం పొందవచ్చు.

2) ది. 1-9-2004 తరువాత నియమించబడిన ఉద్యోగులు NPSకు, CPS క్రింద చెల్లించే మొత్తమును సెక్షన్ 80CCD క్రింద మినహాయింపు.

3) ఆధారితులు వ్యాధిగ్రస్తులై ఉంటే Insurance Premium క్రింద చెల్లించే మొత్తము గరిష్టంగా రు. 15,000/- వరకు సెక్షన్ 80D ప్రకారము అనుమతించబడును.

4) వికలాంగులైన భార్య/భర్త/పిల్లలు ఆధారితులైన సోదరి, సోదరుడు, తల్లి, తండ్రి కొరకు మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియం లేక ఖర్చుల క్రింద సెక్షన్ 80DD ప్రకారము రు. 50,000/- నుండి రు.1 లక్ష వరకు (40% వైకల్యముంటే రు. 50,000/-, 80% పైనుంటే రు 1 లక్ష వరకు) అనుమతించబడును. అయితే 60 సం॥లు పైబడిన సీనియర్లు సిటిజన్ల మెడికల్ ఇన్సురెన్స్ ప్రీమియం క్రింద అదనముగా రు. 20,000/- వరకు ఆదాయపు పన్నునుండి మినహాయించబడును.

5)సెక్షన్ 80U క్రింద అంగవికలురుకు 40% వైకల్యము వారికి రు. 50,000/-, 80% కన్నా ఎక్కువ వైకల్యము కలవారికి రు. 75,000/- వరకు మినహాయింపు.

6)సెక్షన్ 80E ప్రకారము ఆధారితులకొరకు మరియు వ్యక్తిగతంగా తీసుకున్న విద్యారుణాలపై వడ్డీ పూర్తిగా మినహాయింపు.

7) ఇంటిరుణముపై చెల్లించే వడ్డీ రు. 1,50,000/ వరకు మినహాయింపు కలదు. సెక్షన్ 24 ప్రకారము

**10. ఆదాయము పన్నును ఎట్లు చెల్లించవచ్చు?:-**

ఆదాయపు పన్నును శ్లాబులకనుగుణంగా తాత్కాలికంగా మదింపుచేసుకొన్నచో సుమారుగా చెల్లించవలసిన ఆదాయపు పన్ను తెలియును. ఈ మొత్తమును నెలకు కొంత చొ॥న ఉద్యోగి ప్రణాళికాబద్ధంగా online జీతాల బిల్లులో మినహాయించుకొన్నచో జనవరి, ఫిబ్రవరి మాసములలో అధికభారము పడకుండా ఉండును. ప్రతినెల DDO నుండి IT మినహాయించిన షెడ్యూల్‌ను (Token No. మరియు తేదీతో సహా) తీసుకొని భద్రపరచుకోవాలి. జనవరి నెలలో ఆదాయపు పన్నును Form-16 ప్రకారము మదింపు చేసుకొని అధికముగా చెల్లించవలసినది ఏమైనా ఉంటే ఫిబ్రవరి 2012 నెలలో మినహాయించుకోవచ్చును.

ఆదాయపు పన్నును సక్రమంగా చెల్లించుట ప్రతి పౌరుని సామాజిక, రాజ్యాంగ బాధ్యత. ఉపాధ్యాయులు ఈ బాధ్యతను సక్రమంగా నెరవేర్చి ఉద్యోగ వర్గాలకు ఆదర్శంగా ఉండాలని ఆశిస్తున్నాము.

**అభినందనలతో.................... సి.వి.యస్.మణి**